# వ్యవసాయ శాఖ, రైతాంగం అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కి సిద్ధమా?

## సవాల్ విసిరిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులను రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం
- జగన్ పాలనలో రైతులు నరకం చూశారు
- కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉంది
- రైతు పేరు చెప్పడానికి జగన్ అర్హుడు కాదు.. రైతు కష్టాన్ని దోచుకొని, రైతు కన్నీటి మీద రాజకీయాలు చేసిన వ్యక్తి జగన్
- వైసీపీ పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న జగన్
- కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో రైతుల పక్షాన నిలుస్తుంది... రైతు కష్టం వృథా కాకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, ఎల్లో సింగం

రైతాంగం అభివృద్ధి, వ్యవసాయ శాఖలో చేసిన సంస్కరణలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా? అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ అధినేత జగన్‌కు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులు ఏవో రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు మోసపూరిత వాగ్దానాలు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని, మద్దతు ధరలు కోత పెట్టి, ఇన్సూరెన్స్ డబ్బులు ఆపేసి, పంటలు అమ్మకానికి రాకుండా చేసిన వైసీపీ వైఫల్యాలను ప్రజలు మరచిపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు తోడుగా నిలబడి విత్తనాల నుంచి పంట అమ్మకాల వరకు పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ఎరువులు, విత్తనాలు సమయానికి అందిస్తూ, పంటలకు రుణ సౌకర్యం కల్పిస్తూ, రైతు కుటుంబాలను రక్షించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. దీనిపై ధైర్యం ఉంటే జగన్ పబ్లిక్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. ఎవరికి రైతుల పట్ల నిజమైన నిబద్ధతుందో ప్రజలే తీర్పు చెబుతారు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతాంగానికి ఊరట కల్పించే విధంగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ఎరువుల సరఫరా, పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రుణమాఫీ వంటి కీలక అంశాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, తన ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి మళ్లీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు సంక్షేమం అంటే జగన్ కు ఏమాత్రం పట్టులేదని ఆయన పాలనలోనే స్పష్టమైందన్నారు. ఎరువుల కొరత, నల్లబజారు, కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, పంట బీమా చెల్లింపులలో మోసాలు ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం రాత్రింబవళ్ళు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం ప్రతిదాన్నీ కుతంత్రం చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతుకు అందుతున్న ప్రతి సహాయం జగన్ కంటకంగా మారిందని మంత్రి అన్నారు.

ధరల స్థిరీకరణ నిధి పేరుతో 3 వేల కోట్లు ఏర్పాటు చేశామని, 7,800 కోట్లు ఖర్చు పెట్టామని జగన్

ఎరువులు, విత్తనాలు సమయానికి అందిస్తూ, పంటలకు రుణ సౌకర్యం కల్పిస్తూ, రైతు కుటుంబాలను రక్షించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. దీనిపై ధైర్యం ఉంటే జగన్ పబ్లిక్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. ఎవరికి రైతుల పట్ల నిజమైన నిబద్ధతుందో ప్రజలే తీర్పు చెబుతారు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతాంగానికి ఊరట కల్పించే విధంగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ఎరువుల సరఫరా, పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రుణమాఫీ వంటి కీలక అంశాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, తన ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి మళ్లీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు సంక్షేమం అంటే జగన్ కు ఏమాత్రం పట్టులేదని ఆయన పాలనలోనే స్పష్టమైందన్నారు. ఎరువుల కొరత, నల్లబజారు, కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, పంట బీమా చెల్లింపులలో మోసాలు ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం రాత్రింబవళ్ళు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం ప్రతిదాన్నీ కుతంత్రం చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతుకు అందుతున్న ప్రతి సహాయం జగన్ కంటకంగా మారిందని మంత్రి అన్నారు.

ధరల స్థిరీకరణ నిధి పేరుతో 3 వేల కోట్లు ఏర్పాటు చేశామని, 7,800 కోట్లు ఖర్చు పెట్టామని జగన్ చెబుతున్నారు. అసలు మార్కెట్‌లో ధరలు పడిపోకపోయినా 7,800 కోట్లు ఎక్కడికి పోయాయి? రైతులకు ఒక్క పైసా ఉపయోగం లేకుండా ఆ డబ్బు ఎవరెవరి జేబుల్లోకి వెళ్లింది? ఇవన్నీ పచ్చి అబద్ధాలు. వైసీపీ హయాంలో రైతుల ఉత్పత్తుల కొనుగోలు అనే మాటే లేదు. నిజంగా కొనుగోలు చేసి ఉంటే ఏ రైతు నుండి, ఏ పంటను, ఏ ప్రాంతంలో కొనుగోలు చేశారో కాగితాలతో చూపించగలరా? లేకపోతే అబద్ధాల గజిబిజి నుంచి బయటపడగలరా?" అని సవాల్ విసిరారు. %ఎణ% బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 3 సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. ఉల్లి ధరల విషయంలో మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మా ప్రభుత్వం మద్దతు ధరగా రూ.1200 ప్రకటించింది. ఈనాడు పత్రికలో వెలువడింది. కానీ మీరు ఒకవైపు రూ.1200 మద్దతు ధర అని చెబుతారు, మరోవైపు రూ.300కే కొనుగోలు జరుగుతోందని అంటారు... అసలు మద్దతు ధర విధానం మీకు తెలుసా? తెలుసుకునే తెలివి ఉన్నదా? మద్ధతు ధర కన్నా మార్కెట్ లో అమ్ముడుపోయినటువంటి విలువ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. మార్కెట్ లో 300 రూ ట్రేడ్ అయితే మిగతా 900రూ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ ప్రాథమిక జ్ఞానం కూడా లేని మీరు అసలు మాజీ ముఖ్యమంత్రివేనా?" అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసినా డబ్బులు ఇవ్వలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయి పడ్డ నగదును రైతులకు అందచేశామని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోపే నగదు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత మాది అని మంత్రి గుర్తుచేశారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించామని, 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము. ఇందుకు గాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేల మంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున 171 కోట్లు చెల్లించాము.



గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చీకి క్వింటాకి రూ.11,781/-లు మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చీ ధర స్థిరీకరించబడి రూ.11,781/-లు కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో %వీ×ూ% పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చీ ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500/- చొప్పున 130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020 సంవత్సరంలో మార్కెట్ ధర 12000/-లు ఉంటే మద్దతు ధర రూ.7000/-లు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ఒక కార్పొరేట్ సీఎంకి సామాన్యుని తాలూకా కష్టాలు , సామాన్యులు ఉపయోగించే వస్తువుల తాలూకా రేట్లు తెలియాలి అనుకోవడం హాస్యాస్పదం. ఉల్లి ధర పడిపోయింది బహిరంగ మార్కెట్లో కేజీ 34 రూపాయలు ఉందని, ధనవంతులు ఉపయోగించే బిగ్ బాస్కెట్ లో ధరలు కనిపిస్తున్నాయి గాని సామాన్యుడు వాడేటటువంటి రైతు బజార్లో ఈ రోజు ఉల్లి ధర ఎంత ఉందనేది మాట్లాడి ఉంటే ప్రజలు సంతోషించేవారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పటం వలన పక్క రాష్ట్రాలలో యూరియా కొరత వలన పలు రాష్ట్రాలలో ఆందోళనలను చేయడం వలన ఏపీలో కూడా యూరియా దొరకదని భయంతో మూడు సీజన్లకు వాడాల్సిన యూరియాను ఒకే సారి రైతులు కొనుక్కోవాలి అన్న అభద్రతాభావం, యూరియా దొరకటం లేదని ఫేక్ ఫోటోలు పెట్టి రైతులు అదే నిజమనుకొని రబీ సీజన్ కు కావల్సిన యూరియాను ముందుగానే కొనుక్కొవాలని భయాన్ని వైసీపీ నేతలు సృష్టించారు. ఇటీవల ఒక నెల డ్రై స్పెల్ రావడం తరువాత విస్తారంగా ఒకే సారి వర్షాలు కురవడం వలన ఆగస్ట్ నెలలో ఒకే సారి రాష్ట్ర వ్యాప్తంగా వరి పంటను వేయడంతో ఒక 10 రోజులు రైతులు యూరియా దొరకదని భయభ్రాంతులకు గురయ్యేలా వైసీపీ వారు వాతావరణాన్ని సృష్టించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి రావలసిన కేటాయింపు యూరియా కంటే అధిక మొత్తంలో అదనంగా యూరియాను కేటాయించుకొని జిల్లాలకు సరఫరా చేసి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాం. నేటికి యూరియా కొరత తీరిపోయింది. రబీ సీజన్ కు కావల్సిన 9.3 లక్షల మెట్రిక్ టన్నులను ముందస్తుగానే సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించే ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు, గతంలో వైసీపీ నేతలు బ్లాక్ మార్కెట్ కు యూరియాను తరలించడంతో అందరూ అదే విధంగా వ్యవహరిస్తారని భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వ కాలంలో సహకార సంస్థలకు 70 % , ప్రైవేట్ వ్యాపారులకు 30 % యూరియాను కేటాయింపులు జరిపాం. గత ప్రభుత్వంలో 50-50 శాతం నిష్పత్తిలో యూరియాను పంపిణీ చేసి బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించారని దుయ్యబట్టారు. ఆర్ఎస్కేలు మీ ప్రభుత్వంలో ఉన్న దాని కంటే ఈ ప్రభుత్వంలోనే ఆర్ఎస్కేలు ద్వారా పిఎసిఎస్ ద్వారా అధికంగా ఎరువులు వీటి ద్వారా అమ్మకాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ప్రైవేట్ వ్యాపారుల దగ్గర లంచాలు తీసుకొని ఉంటారని,ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించే

ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు, గతంలో వైసీపీ నేతలు బ్లాక్ మార్కెట్ కు యూరియాను తరలించడంతో అందరూ అదే విధంగా వ్యవహరిస్తారని భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వ కాలంలో సహకార సంస్థలకు 70 % , ప్రైవేట్ వ్యాపారులకు 30 % యూరియాను కేటాయింపులు జరిపాం. గత ప్రభుత్వంలో 50-50 శాతం నిష్పత్తిలో యూరియాను పంపిణీ చేసి బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించారని దుయ్యబట్టారు. ఆర్ఎస్కేలు మీ ప్రభుత్వంలో ఉన్న దాని కంటే ఈ ప్రభుత్వంలోనే ఆర్ఎస్కేలు ద్వారా పిఎసిఎస్ ద్వారా అధికంగా ఎరువులు వీటి ద్వారా అమ్మకాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ప్రైవేట్ వ్యాపారుల దగ్గర లంచాలు తీసుకొని ఉంటారని, మీ సమయం లో కన్నా ఈ ప్రభుత్వ సమయంలోనే ఆర్ఎస్కే ల ద్వారా పిఎసిఎస్ ల ద్వారా అధికంగా ఎరువులు సప్లై చేసామన్న విషయాన్ని గ్రహించి మాట్లాడితే మాట్లాడితే మాజీ సీఎం జగన్ కు గౌరవం దక్కేది అని అన్నారు. పంట నష్టం వస్తే సీజన్ లోపే ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని మాట్లాడుతున్నారు ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో ఇన్ని అస్తవ్యస్తమైనటువంటి పరిస్థితులు వచ్చాయంటే మీరు తీసుకున్నటువంటి నిర్ణయాలే కారణం. అన్నదాత సుఖీభవ పథకానికి 7 లక్షల మందిని తగ్గించాం అని అంటున్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదా సుఖీభవ ద్వారా నగదును అందచేశాం. మిగిలిన వారికి తిరిగి ఇచ్చేందుకు ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి రాని కౌలు రైతులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం 20 వేలు అందచేస్తుదన్న విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. లాస్ట్ లో 2019 తరువాత ఏ ఒక్క సంవత్సరానికి రభి కి ఇన్స్యూరెన్స్ ఇవ్వలేదు . 2022 -23 ఖరీఫ్ తరువాత ఖరీఫ్ కి ప్రీమియం కట్టకుండా ఎగనామం పెట్టి రైతులని జగన్ మోసం చేశాడు.రాష్ట్రంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్న యూరియాను కట్టడి చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నామని... ఆయా చిత్రాలను తన సొంత పత్రికలో వేసుకొని ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం విచిత్రంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు పారదర్శకంగా ఎరువులు పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతుంటే అబద్ధపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం జగన్ వంకర బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు నిన్న చేపట్టిన అన్నదాత పోరులో రైతులే లేరని, రైతులు జగన్ ను, వైసీపీ ని మర్చిపోయారని అన్నారు. గత ప్రభత్వంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని, ఎవరైనా ఏ విషయంపైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేయడం, లేదా విచక్షణారహితంగా దాడులు చేయడం ఆ కారణంచే ఎవరు బయటకు వచ్చి వారి గొంతును వినిపించుకునే వారు కాదని, నేడు స్వేచ్ఛగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనను చూసి తట్టుకోలేక కుళ్లి కుళ్లి ఏడుస్తున్న జగన్ హంద్రీ-నీవా కాలువలో దూకితే వైసీపీ కి మోక్షం లభిస్తుందని అన్నారు.

# అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగేలా చేశారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**- సభ అనుకున్న దానికన్నా ఎక్కువగా గ్రాండ్ సక్సెస్ అయింది**

**- సభా వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుపాటి**

సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. అనంతపురం శాసనసభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... తొలి విజయోత్సవ సభను.. ఇక్కడ నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు జనం తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్-2 నాటికి నగరంలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో జనం తరలివచ్చారని అన్నారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోవడం వల్ల చాలామంది బయటే ఉండిపోయారన్నారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ లోనే జనం ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. ఈ స్థాయిలో సభ



జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చి అర్బన్ నియోజకవర్గంలో సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నట్లు దగ్గుపాటి తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం పర్యటనలో ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం

సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమంలోభాగంగాఅనంతపురం పర్యటనలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివిధ శాఖలలో ఉన్న మంత్రులు, మహిళా శాసనసభ్యులు మరియు ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీసమేతంగా తమ స్వగృహానికి తంగిరాల సౌమ్య ని ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. తంగిరాల సౌమ్య ఎమ్మెస్ రాజు ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సేవలో పరస్పర సహకారం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. అనంతపురం పర్యటనలో స్థానిక నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## జిందాల్ పోరాటం పై నేషనల్ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ హుస్సేన్ నాయక్ కూ ఈరోజు ఢిల్లీ లో వినతి పత్రమ్

**- దేశ రాజధానికి చేరిన జిందాల నిర్వాసితులు సమస్య**

**- ఎమ్మెల్సీ ఇందుకు రఘురాజు ఆధ్వర్యంలో ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద ధర్నా**

**- న్యాయం కావాలంటూ నినాదాలతో హెూరెత్తించిన నిర్వాసితు**



దేశ రాజధాని ఢిల్లీ లో ఖాన్ మార్కెట్ వద్ద గల లొక్నాయక్ భవన్ లో నేషనల్ ఎస్టీ కమిషన్ డైరక్టర్ శ్రీ హుస్సేన్ నాయక్ గారిని %మీజ% ఇందుకూరి రఘు రాజు తో పాటు కలిసిన జిందాల్ నిర్వాసిత రైతులు అనంతరం ఆయనికి వినతి పత్రం అందించి జిందాల్ నిర్వాసితులు ఆందోళన ను వినిపించి తమ సమస్యని క్లుప్తంగా వివరించిన ఎస్సి ,ఎస్టీ నిర్వాసిత రైతులు అందుకు గాను హుస్సేన్ నాయక్ స్పందించి ఈ విషయం పై గతం లో కలెక్టర్ నోటీస్ ఇవ్వటం జరిగింది. అని అలాగే అక్కడ ఉన్న తన అధికారిని పిలిపించి గతం లో తాను ఇచ్చిన నోటీస్ తాలుకు వివరాలు వెంటనే రప్పించి రైతులకి వివరించారు అలాగే మరలా నోటీస్ పంపించి మీ సమస్య కి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తా అని అలాగే రైతులకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తా అని బరోసా ఇచ్చారు

## విజయవాడలో కళాకృతుల పండుగ

### లేపాక్షి ప్రదర్శనకు విశేష స్పందన

విజయవాడ, :ఎల్లో సింగం

"లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీలు భారతీయ జీవన వారసత్వానికి ప్రతిబింబం. మన కళాకారుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, వారికి గుర్తింపు, మార్కెట్లు, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను అందిస్తాయి," అని హస్తకళలు, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అన్నారు. విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపంలో జరుగుతున్న హస్త కళల ఉత్సవాన్ని బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈ తరహా వేదికలు భారతీయ హస్తకళల అందం, వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా కళాకారులను వినియోగదారులు, రూపకర్తలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయని వివరించారు. "ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయం, సహనానికి ప్రతీక. ఈ కళలను రాబోయే తరాలకు కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిసోడియా పేర్కొన్నారు. లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీ ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నదన్నారు. కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక బొమ్మలు, చెక్కచిత్తరువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు ప్రధాన కళల్లో పోటీ నిర్వహించామని, బంగారు,



వెండి, కాంస్య పతకాలు, రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమం సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం జరగనుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన కళాకారులను సమాజంతో అనుసంధానం చేయడంలో, సంప్రదాయ నైపుణ్యాలను కాపాడడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కళల వారసత్వం లో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా నుంచి దాదాపు నలభైమంది శిల్పులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. ప్రదర్శనలో చెక్కచిత్తరువులు, క్రోషే లేస్, తంజావూరు చిత్రాలు, తోలుబొమ్మలు, దుర్రీలు, రగ్గులు, అనుకరణ ఆభరణాలు వంటి ఎన్నో కళాఖండాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రదర్శన, అమ్మకం 14 వ తేదీ వరకు కొనసాగనుంది.

## ప్రతి రైతుకూ యూరియా అందిస్తాం.. జిల్లా కలెక్టర్

పెదమద్దాలి,ఎల్లో సింగం

ప్రతి రైతుకూ సరిపడా యూరియాఅందిస్తామని, సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పామర్రు మండలంలోని పెదమద్దాలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసి యూరియా పంపిణీ స్థితిగతులపై రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఎకరానికి కనీసం అరకట్ట లేదా కట్ట యూరియాను అందించాలని ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ను కోరారు. ఈ క్రమంలో ఆయన గత వారంలో జరిగిన యూరియా పంపిణీ వివరాల జాబితాను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత పంపిణీ చేశారు, ఇంకా ఎంత అవసరం ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సొసైటీ కింద ఉన్న పెదమద్దాలి, బల్లిపర్రు, ఇప్పటి వరకు ఎంత పంపిణీ చేశారు, ఇంకా ఎంత అవసరం ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సొసైటీ కింద ఉన్న పెదమద్దాలి, బల్లిపర్రు, కురుమద్దాలి, ఉరుటూరు వంటి నాలుగు గ్రామాలకు ఇప్పటి వరకు 159 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామని, ఇంకా 40 మెట్రిక్ టన్నుల యూరియా ఇండెంట్ పెట్టామని అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో ప్రతిపాదించిన యూరియాను సొసైటీకి తప్పనిసరిగా సరఫరా చేస్తామని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకూ సరిపడా యూరియాను సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, తహసిల్దార్ రవికాంత్, మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు, సొసైటీ సెక్రెటరీ తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.



## దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మనంతర్ వద్ద జిందాల్ నిర్వాసితులు ధర్నా




ఎస్.కోట మండలం బొడ్డవర పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా జిందాల్ భూనిర్వాసితులు చేస్తున్న ఆందోళనలు తెలిసినదే.. అయితే ఇక్కడ అధికారులు,ప్రజా ప్రతినిధులు,జిందాల్ యాజమాన్యం కానీ కనీసం రైతులును పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ రఘురాజు ఆరోపించారు. అందుకోసమే నేను ఈ పేద,బడుగు,బలహీన వర్గాల అమాయక గిరిజనుల పొట్ట కొట్టొద్దని వాళ్ళకు అండగా ఉండి హరిజన,గిరిజన రైతులకు న్యాయం జరిగేవరకు మా పోరాటం చేస్తామని మండల,జిల్లా, రాష్ట్రంలో న్యాయం జరగలేదని మా హరిజన,గిరిజన భూనిర్వాసితుల బాదలు దేశ రాజధాని ఢిల్లీలో గళం విప్పడానికే వెళ్ళమని తెలిపారు.ఇప్పటికైనా జిందాల్ యాజమాన్యం అధికారులు వచ్చి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతున్నానని అన్నారు.

## జ్ఞాపకాలలో నిలిచిపోయిన మానవతామూర్తి

### మునికృష్ణయ్య 8వ వర్ధంతి సందర్భంగా సేవా కర్మ




**తిరుపతి, సెప్టెంబర్ 10(ఎల్లో సింగం)**
ఇంటి ఇలవేల్పుగా, అహర్నిశలు సహాయ సహకారాలు అందించిన మానవతామూర్తిగా అందరి మనసుల్లో నిలిచిన తాతయ్య నాయుడుపలి మునికృష్ణయ్య(ఇప్పుడు పత్రిక రిపోర్టర్) 8వ వర్ధంతి సందర్భంగా, ఆయన జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరోసారి ముక్కోటి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. సహనంతో కూడిన సేవా మార్గం ఆయన జీవిత పాఠం కాగా, ప్రజల పట్ల చూపిన అండదండలు ఇప్పటికీ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. మునికృష్ణయ్య వర్ధంతి రోజున ఆయన జ్ఞాపకాలకు నూతన ప్రాణం పోసేలా, ప్రతి ఒక్కరూ పాల్గొని ఆయన సేవా దృక్పథానికి నివాళి అర్పించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## అగ్రహారం గ్రామస్తుల దాహం తీర్చిన జనసేన ఇన్చార్జ్ యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, సెప్టెంబర్ 10/(ఎల్లో సింగం))**
గంగాధర నెల్లూరు నియోజకవర్గంగంగాధర నెల్లూరు మండలం వేల్కూరు పంచాయతీపిబి అగ్రహారం గ్రామంగ్రామ సమస్యలు గ్రామంలో ప్రస్తుతం ఉన్న తాగునీరు ప్రక్కనే ఉన్న ఏటికి సమీపాన ఉండటం వల్ల, తాగునీటికి అనుకూలంగా లేదు. కొత్త బోరు ఏర్పాటు చేయాలిగ్రామం నుండి వేల్కూరు మెయిన్ రోడ్డు కి 2.2 కిలోమీటర్ దూరం ఉన్నందువల్ల ఉదయము మరియు సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలిఅల్లెమ్మ భర్త బలరాం అను నిరుపేదలకు చెందిన 300 నాటు కోళ్లు కుక్కల దాడిలో చనిపోయాయి. ఒక లక్షా యనభై వేల రూపాయలు (1,80,000/-) నష్టం వాటిల్లింది. ఈనిరుపేదకుటుంబాన్ని ఆదుకోవాలిడ్వాక్రా గ్రూపులకు సంబంధించిన సమావేశాలు వేల్కూరులో కాకుండా దూరం ఎక్కువగా ఉన్నందువల్ల గ్రామంలోనే ఏర్పాటు చేయాలిగ్రామంలోని నిర్వహిస్తున్న బెల్ట్ షాపును రద్దు చేయాలి. దీనివల్ల చాలా మంది అనారోగ్యంతో బాధపడు తున్నారు. కొంతమంది సీఎం సి వెలుర్ హాస్పిటల్ ఇంకా ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కష్టపడి కూలి జీవనం చేసుకొనే 95 శాతం మంది ఇబ్బంది పడుతున్నారువేల్కూరులో కాకుండా దూరం ఎక్కువగా ఉన్నందువల్ల గ్రామంలోనే ఏర్పాటు చేయాలిగ్రామంలోని నిర్వహిస్తున్న బెల్ట్ షాపును రద్దు చేయాలి. దీనివల్ల చాలా మంది అనారోగ్యంతో బాధపడు తున్నారు. కొంతమంది సీఎం సి వెలుర్ హాస్పిటల్ ఇంకా ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కష్టపడి కూలి జీవనం చేసుకొనే 95 శాతం మంది ఇబ్బంది పడుతున్నారు (గ్రామంలోని ఒక వీధిలో వర్షం పడిన ప్రతిసారి రోడ్డంతా మీరు నిల్వ ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

# రేపు నందిగామలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన

**నందిగామ, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం):**
నందిగామ పట్టణానికి ఆరోగ్యరంగంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచేలా, ప్రభుత్వ డివిఆర్ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో 100 పడకల సామర్థ్యంతో నూతన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం రేపు (శనివారం) జరగనుంది. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు నిర్మించబడుతున్న ఈ ఆధునిక సదుపాయాలతో కూడిన ఆసుపత్రి స్థానికులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) గారు, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం పెంచుతూ, నూతన ఆసుపత్రుల నిర్మాణం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సదుపాయాలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకువస్తున్నట్టు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, "నందిగామ ప్రజల కెల్లా విశ్వాసం, ఆరోగ్యంపై అధిక శ్రద్ధ చూపే ప్రభుత్వ లక్ష్యం సమన్వయంతో ఈ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నాం. ప్రజల మద్దతుతో ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను," అని పిలుపునిచ్చారు.




## కేంద్ర నిర్ణయానికి కృతజ్ఞతగా అనంతపురంలో ఘనంగా మోర్నింగ్ వాక్ ర్యాలీ

**ధర్మవరం :ఎల్లో సింగం**
కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా అనంతపురం పట్టణంలో బుధవారం ఉదయం ఘనంగా మోర్నింగ్ వాక్ ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ అనంతపురం టౌన్ క్లాక్ టవర్ వద్ద ర్యాలీని ప్రారంభించి, ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ప్రజాసేవా తపనకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా మాధ్యమ తరగతి, వ్యాపార వర్గాలు, చిన్న వ్యాపారులు మరియు వినియోగదారులందరికీ ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జిఎస్టి స్లాబ్స్‌ను గణనీయంగా తగ్గిస్తూ 5% మరియు 8% స్థాయిలో నిర్ణయించడం పట్ల ప్రజల నుండి విశేషమైన ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ర్యాలీలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి పాలాభిషేకం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, వాకర్స్ క్లబ్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు




ర్యాలీలో ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం, మంత్రి సత్యకుమార్ యాదవ్ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో మమేకమై, జి ఎస్ టి స్లాబ్స్ తగ్గింపుతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. అందరికీ సమానంగా ఉపశమనం కలిగిస్తుందని వివరించారు.

# జిల్లా యాత్రికులు 61 మంది సురక్షితం...

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
జిల్లా నుంచి మానస సరోవర యాత్రకు వెళ్లిన 61 మంది క్షేమంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. వీరిని సురక్షితంగా జిల్లాకు తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామ ని జిల్లా కలెక్టర్ డా బి.ఆర్. అంబేద్కర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యాత్రికులతో జిల్లా ఇన్ ఛార్జ్ మం త్రి, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత స్వయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారని అ న్నారు. వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు.



ఖాట్మండులో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా మన రాష్ట్రానికి రప్పించేందుకు రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని, ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం ఆయన పర్యవేక్షిస్తు న్నారని కలెక్టర్ తెలిపారు. మంత్రి లోకేష్ కు జిల్లా యాత్రికులు 61 మంది జాబి తాను పంపించామని తెలిపారు.యాత్రీ కులను ఖాట్మండ్ నుంచి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక విమానంలో రాష్ట్రానికి తీసుకురాను న్నారని, వారి బంధువులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ కోరారు.,

# ఆత్మహత్యలు నివారణ పై విద్యార్ధులకు అవగాహన

**సీతంపేట సెప్టెంబర్ 10(ఎల్లో సింగం)**
ఆత్మహత్యలు నివారణకు టాస్క్ ఫోర్స్ అనేఅంశంపై డిగ్రీ కళాశాల విద్యార్థులకుఅవగాహన కల్పించడం జరిగిందని ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సుశాంత్ జానా స్పష్టం చేశారు. బుధవారం స్థానిక డిగ్రీకళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలోవిద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్మాట్లాడుతూ జీవితం చాలా గొప్పదని ఉన్నతవిద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలునివారణ చేయడమే ఈ కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. కళాశాలప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావుమాట్లాడుతూ క్షణికావేశంలో తీవ్రమైననిర్ణయాలు తీసుకోవద్దని పెద్దవాళ్లు సలహాలుతీసుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలిఅన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎస్రవికుమార్. డాక్టర్ వి .పని కుమార్బి. మంజుల బి. నరేష్ డాక్టర్ విజయలక్ష్మిటి. లలితా కుమారి ఎం. రవి కిరణ్ కుమార్ టి. రామకృష్ణ ఎస్. తమ్మయ్యతదితరులుపాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం లోనే అభివృద్ధి, సంక్షేమం

## సూపర్ సిక్స్, సూపర్ హిట్ బహిరంగ సభ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి, ఎల్లో సింగం
ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమన్వయంతో నడిపిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక కూటమి ప్రభుత్వంగా సగర్వంగా చెప్పు కుంటున్నామనీ పుట్టపర్తి శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి తెలిపారు, అభివృద్ధిని లక్ష్యంగా, సంక్షేమాన్ని ప్రాణంగా భావిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను నెరవేర్చి ఈ విజయోత్సవ సభను జరుపుకుంటున్నామన్నారు, గత ప్రభుత్వం వల్ల జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుని, ఏ ప్రభుత్వం చేయలేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తోంది కూటమి ప్రభుత్వం అన్నారు,ఏ సమాజమైనా ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా ముందుకు రావాలంటే విద్య అత్యంత కీలకం అన్నారు,మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యాశాఖ అభివృద్ధి చెందుతోందనీ, అందరికీ విద్య అందుబాటులోకి వస్తోందన్నారు,గత ప్రభుత్వం తప్పిదాల వల్ల యువతకు అందని ద్రాక్షగా మిగిలిన మెగా డీఎస్సీ కలను విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుమెగా డీఎస్సీ కలను విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు నెరవేర్చారన్నారు, 1994 నుంచి ఇప్పటి వరకు టీడీపీ 13 డీఎస్సీలు నిర్వహించి, 1,80,208 ఉపాధ్యాయులను నియమించిందన్నారు, విద్యావేత్త లోకేష్ విద్యా వ్యవస్థలో సమూలమైన, సమగ్రమైన మార్పులు తీసుకొచ్చారన్నారు,యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వ హించిందన్నారు,రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.
సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభకు విచ్చేసిన సత్యసాయి అనంతపురం ఉమ్మడి జిల్లాల ప్రజలకు మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టిటిడి ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించిన

## నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**- బ్రహ్మోత్సవాలకు గడువు లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- సమిష్టిగా పనిచేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిద్దాం**



తిరుమలఎల్లో సింగం
తిరుమల శ్రీకలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సేవా దృక్పథంతో, మరింత బాధ్యతగా సేవలు అందించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఉన్నతాధికారులకు దశ దిశ నిర్దేశించారు. తిరుమల శ్రీ అన్నమయ్య భవన్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఉన్నతాధికారులతో పరిచయ కార్యక్రమం మరియు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు కేవలం 2 వారాలు మాత్రమే ఉన్నాయని, గడువు లోపుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ, భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలు అందించాలో ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదేవిదంగా, టిటిడి చైర్మెన్ వచ్చే ఫీడ్ బ్యాక్, బోర్డు మెంబర్స్, డయల్ యువర్ ఈవో, ఐవిఆర్ఎస్, వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ, సర్వే తదితర మార్గాల ద్వారా ఎప్పటికప్పుడు భక్తులను అభిప్రాయ సేకరణ తీసుకుని ఇంకా మెరుగైన సేవలను అందించే అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా, వీలైనంత వరకు ఆధునిక టెక్నాలజీ సాయంతో మరింత మెరుగైన సేవలు అందించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. టిటిడిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. ఉదయం కాలినడకన తిరుమల వస్తుంటే చాలా మంది భక్తులు టిటిడిలో అందుతున్న సేవలపై సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే, భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు చాలా రుచికరంగా, నాణ్యంగా ఉన్నట్లు భక్తులు చెప్పారన్నారు. తక్షణం చేపట్టే అభివృద్ధి పనులు, దీర్ఘకాలికంగా చేపట్టనున్న పనులపై కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు అందించే సేవలతోపాటు, విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమిష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యంగా సేవలు అందిద్దామన్నారు. టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం మాట్లాడుతూ, స్థానిక ఆలయాలలో మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హింధూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ, అలిపిరి టోల్ గేట్ వద్ద ఆధునికరించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు మోసాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని, అదే సమయంలో సైబర్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.మొదటగా ఉన్నతాధికారులు అందరూ తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను టిటిడి ఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడిలోని పలు శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయంలో వాలంటీర్ల కీలక పాత్ర



పులివెందుల ఎల్లో సింగం
అనంతపురంలో జరిగినటు వంటి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం నుండి కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ఆధ్వర్యంలో 80 మంది వాలంటీర్ల తరలి వెళ్లారు.సభ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కేటాయించినటువంటి గ్యాలరీలలో కూటమి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తూ సభను విజయవంతం చేయడంలో మైసురా ఆధ్వర్యంలో వెళ్ళిన వాలంటీర్లు కీలక పాత్ర వహించారు.వాలంటీర్ల అందిన సేవలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందిం చారు .ఈ కార్యక్రమంలో ముఖ్యంగావెంకటేశ్వర రెడ్డి మహేష్ రమేష్ నరసింహారెడ్డి రవి రెడ్డి తో సహా 80 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగావాలంటీర్లుగా రావడం చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ మారుపేరు కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పనిచేయడానికి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త లు వాలంటీర్లు గా వచ్చినటువంటి పార్లమెంట్ కార్యదర్శు బొజ్జ మైసూరా రెడ్డి రెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది

### టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ



తిరుమలఎల్లో సింగం
తిరుమల టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు.టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్రీ శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు.స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు %-% మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకుటీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు %-% మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి కొత్త దిశ, కొత్త దృష్టి - సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో మంత్రి సత్యకుమార్

ధర్మవరం ఎల్లో సింగం

అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించిన సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా వారికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడిన మంత్రి సత్యకుమార్ యాదవ్, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధిని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది ప్రజాస్వామ్య పండుగలో ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల కూటమి అధికారం లోకి వచ్చిందని, ఈ కూటమి నాయకత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల ప్రజలకు ఇచ్చిన హామీలను సత్యసంధతతో నెరవేర్చుతూ ఉన్నారని తెలిపారు.కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తరువాత అభివృద్ధి దిశగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రి తెలిపారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రతి పేద కుటుంబం సంక్షేమాన్ని అందుకోవడానికి కూటమి ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు సాగుతోంది" అని అన్నారు.కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతోంది. 65 లక్షల మందికి సామాజిక పింఛన్లు, 68 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం, ఒక కోటి అక్కచెల్లెమ్మలకు దీపం-2 పథకం, 2 కోట్ల మందికి పైగా ఉచిత బస్సు ప్రయాణం %-% ఇవన్నీ కూటమి సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలవుతుందనే విశ్వాసం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని తెలిపారు.అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ, పోలవరంను పూర్తి చేయడం, రాజధానిని నిర్మించడం, ఎక్స్‌ప్రెస్‌వేలు, పోర్టులు, రోడ్లు నిర్మించడం వంటి భారీ ప్రాజెక్టులు వేగంగా అమలు అవుతున్నాయని మంత్రి వివరించారు. "సంక్షేమం %-% అభివృద్ధి సమాంతరంగా నడుస్తూ, లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది కూటమి ప్రభుత్వం" అని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ఉచిత వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వైద్య విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడానికి కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ గత ఐదేళ్లలో



పరదాల చాటున, బ్యారికేడ్ల మాటున తిరిగిన ఆ నాయకత్వం రాష్ట్రంలోని నీరు, నింగి, నెల, నిప్పు, ధూళి పంచభూతాల వరకు దోచుకుంది. ప్రజల హక్కులను సైతం హరిసి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలజేసింది. ఈ క్లెప్టోక్రసీ గ్యాంగ్ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ ఈ రాష్ట్ర ప్రజలు వారిని బట్టబయలు చేశారు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. చివరిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలను ఉద్దేశిస్తూ, ప్రజాస్వామ్య విరోధులైన ఈ క్లెప్టోక్రసీ గ్యాంగ్, మాయమశ్చింద్రులు, మారీచులను రాజకీయ భూస్థాపితం చేయాల్సిన సమయం వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సమగ్ర సుసంపన్నత కోసం కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకోవాలి అని పిలుపునిచ్చారు.

# అనీమియాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ఐసీడీఎస్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లాలో అనీమియా ఎక్కువగా ఉందని, దానిని పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం అందించే పౌష్టికాహారంతో పాటు ఐసీడీఎస్, డీఆర్డీఏ ద్వారా అనేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు 21 రకాలు కలిగిన అదనపు కిట్లను ఐసిడిఎస్ ద్వారా పంపిణీ చేస్తున్నామని, తద్వారా గర్భిణీలలో రక్తహీనత సమస్య తలెత్తరాదని అన్నారు. అయినప్పటికీ రక్తహీనత ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. పోషకాహారం కలిగిన కిట్లు పంపిణీ చేయడంతోనే బాధ్యత అయిపోదని, వాటిని సక్రమంగా గర్భిణీ స్త్రీలు తీసుకునేలా చూడాలని అన్నారు. అలాగే ప్రతీ మాసం రక్త పరీక్షలు జరిపి రక్తహీనత సమస్య నివారణకు తగిన కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఐసీడిఎస్ లక్ష్యాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత కలిగిన మహిళలు, విద్యార్థినుల పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, తద్వారా అనీమియా ముక్త్ పార్వతీపురం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే రక్తహీనత కలిగిన గర్భిణీలకు ప్రతి వారంలో ఒక రోజు పౌష్టికాహారాన్ని అందించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సీడిపీఓ పరిధిలో ముగ్గురు సూపర్




వైజర్లు, ఐదుగురు అంగన్వాడీ వర్కర్ల ద్వారా వారి పరి%ఎష్ట్రఅ%లో ఐసిడిఎస్ ప్రతిపాదించిన లక్ష్య సాధనలో సాధించిన విజయాలను, బెస్ట్ ప్రాక్టీస్ ను ఇతరులకు తెలియజేయాలని ఆదేశించారు. తద్వారా మిగిలిన సీడీపీఓల పరిధిలో లక్ష్యాల సాధనకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఐసిడిఎస్ ద్వారా పంపిణీ చేసే టేక్ హెూమ్ రేషన్ విధిగా ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటికి చేరాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. అపార్ ఐడీల జనరేషన్ త్వరగా కావాలని, వయసుకు తగిన బరువు, ఎత్తు పిల్లల్లో ఉండాలని, అలా లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ పథక సంచాలకులు టి.కనకదుర్గ, సీడీపీఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ సేవలు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పనిచేసిన లోచర్ల రమేష్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. ఉప సంచాలకులుగా పదోన్నతిని పొంది బదిలీపై గుంటూరుకు వెళుతున్న రమేష్ కు బుధవారం కలెక్టర్ ఆయన ఛాంబరులో దుశ్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్నిఉప సంచాలకులుగా పదోన్నతిని పొంది బదిలీపై గుంటూరుకు వెళుతున్న రమేష్ కు బుధవారం కలెక్టర్ ఆయన ఛాంబరులో దుశ్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలోనూ, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో, పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలను అధికారులకు చేరవేసి, వారి నుండి స్పందన తీసుకోవడంలో మంచి పనితీరును కనబరచారని అన్నారు. తెలుగు భాష సాహిత్యంపై మంచి పట్టు ఉందని, దాన్ని కొనసాగించాలని కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా పదోన్నతిపై బదిలీ కాబడిన రమేష్ కు దుశ్సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి, కేకును కట్ చేయించి తినిపించారు.ఈ సందర్భంగా డిఐపిఆర్ఎ ఎల్.రమేష్ మాట్లాడుతూ పునర్విభజన అనంతరం జిల్లాలో పనిచేయడం సంతృప్తిని ఇచ్చిందని, ఒక శాఖకు మంచి పేరు రావాలంటే దిగువస్థాయి సిబ్బంది నుంచి అధికారి వరకు సమష్టి కృషితోనే సాధ్యమని అన్నారు. అటువంటి అదికారులు, సిబ్బంది ఇక్కడ ఉన్నారని, వారందించిన సహకారంతోనే సేవలు అందించగలిగానని పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో సిబ్బంది సేవలు మరువలేనివని,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా పదోన్నతిపై బదిలీ కాబడిన రమేష్ కు దుశ్సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి, కేకును కట్ చేయించి తినిపించారు.ఈ సందర్భంగా డిఐపిఆర్ఎ ఎల్.రమేష్ మాట్లాడుతూ పునర్విభజన అనంతరం జిల్లాలో పనిచేయడం సంతృప్తిని ఇచ్చిందని, ఒక శాఖకు మంచి పేరు రావాలంటే దిగువస్థాయి సిబ్బంది నుంచి అధికారి వరకు సమష్టి కృషితోనే సాధ్యమని అన్నారు. అటువంటి అదికారులు, సిబ్బంది ఇక్కడ ఉన్నారని, వారందించిన సహకారంతోనే సేవలు అందించగలిగానని పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో సిబ్బంది సేవలు మరువలేనివని, ఇదే స్ఫూర్తితో ముమ్ముందు కూడా సేవలు అందించాలని సిబ్బందికి హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ యం.గజపతిరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి.వి.రవికుమార్, సహాయ సమాచార ఇంజినీర్ సిహెచ్.శ్రీనివాస రావు, జూనియర్ సహాయకులు ఎన్.సుజాత, టైపిస్ట్ రాధారాణి సాహు, లక్ష్మణ్, నిర్మల కుమారి, గౌరీశ్వరి, లీలవేణి, మోహిని, షరీఫ్, ప్రవీణ్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిలకడగా డయేరియా బాధితుల ఆరోగ్యం

- జీజీహెచ్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నాం
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- తాగునీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపించాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, ఎల్లో సింగం

విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరిపేటకు చెందిన డయేరియా బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని.. జీజీహెచ్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నామని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ విజయవాడలోని న్యూ జీజీహెచ్ ను బుధవారం రాత్రి సందర్శించారు. బాధితులకు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. 22 మందిలో ఇప్పటికే ఇద్దరు డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు. కేసుల నమోదుకు గల కారణాలను తెలుసుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఆహారం, తాగునీరు నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్ కు పంపించినట్లు వెల్లడించారు. ముందు జాగ్రత్తగా రాజరాజేశ్వరి పేటలో కుళాయి నీటి సరఫరాను ఆపేసి తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఓ మధ్య వయస్కురాలు దీర్ఘకాల వ్యాధులతో ఆసుపత్రిలో మంగళవారం మరణించారని చెప్పారు. ఈ మరణం కేసుకు న్యూ రాజరాజేశ్వరిపేట డయేరియా ఘటనకు ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. ఎలాంటి మరణాలు నమోదు కాలేదని.. వదంతులు నమ్మవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరాపై నిజాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం అత్యవసరం...

# రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):**
ప్రతీ కార్యక్రమాన్ని రాజకీయరంగంలోకి లాగి, రైతుల పేరుతో నాటకాలు ఆడటమే వైసీపీ పద్ధతి అనే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలు, కుట్రలతో మోసం చేసే ప్రయత్నం చేస్తూ, గత ఐదేళ్లు రైతుల కష్టాలను పట్టించుకోని జగన్ ఇప్పుడు రైతుల పేరు చెప్పడం డ్రామా తప్ప మరొకటి కాదు.

**ఎరువుల లభ్యత, సరఫరా వాస్తవాలు:**
మన రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగింది.ఇప్పటివరకు రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగించారు.గత ఏడాది ఇదే తేదీ (సెప్టెంబర్ 10) వరకు 5.06 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా రైతులు కొనుగోలు చేశారు.యూరియాతో పాటు డిఎపి మరియు ఇతర ఎరువులు కూడా 20% అధికంగా రైతులు కొనుగోలు చేశారు.ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నులు స్టాక్‌లో ఉన్నాయి. త్వరలోనే మరో 30 వేల మెట్రిక్ టన్నులు చేరతాయి.దేశీయ ఉత్పత్తి నుంచి మన రాష్ట్రానికి కేటాయించిన 80 వేల మెట్రిక్ టన్నులలో 12 వేల మెట్రిక్ టన్నులు చేరాయి. మిగతావి కూడా రాబోయే రోజుల్లో వస్తాయి.కేంద్రమంత్రి జేపీ నడ్డా జోక్యంతో కాకినాడ పోర్టుకు అదనంగా 7 రాక్స్ వస్తున్నాయి. వైజాగ్, న్యూ మంగళూరు, రాయఘడ్ పోర్టుల నుంచి కూడా సరఫరా కొనసాగుతుంది.రైతులు ఎక్కువగా యూరియానే వాడటానికి కారణం ధర తక్కువగా ఉండటమే. (45 కేజీల సంచి రూ.250, దీని మీద రూ.1900 సబ్సిడీని కేంద్రం భరిస్తోంది.)రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు:రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం చేస్తోంది ప్రభుత్వం.కాఫీ రైతులకు కొత్త తెగులు సమస్య వచ్చిన వెంటనే పంట తొలగించి పరిహారం అందజేస్తోంది.మార్కెట్ ఒడిదుడుకుల వలన ఇబ్బంది పడ్డ మామిడి, పగాకు, మిరప, కోకో రైతులకు తక్షణ సాయం.హెచ్‌డీ బర్టు పగాకు రైతులకు ?200 కోట్లు, మామిడి రైతులకు ?260 కోట్లు, కోకో రైతులకు ?20 కోట్లు విడుదల చేసి ఆదుకున్నాం.అన్నదాత సుఖీభవ్ పథకం కింద తొలి విడతలోనే ?3,200 కోట్లు విడుదల చేశాం.ధాన్యం కొనుగోలుకు ?13,500 కోట్లు ఖర్చు చేసి, రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు చేశాం.

**నిజం ఏమిటి?**
వైసీపీ గతంలో రైతులను వీధుల్లోకి లాగి, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కోసం డిమాండ్ చేసినప్పుడు అరెస్టులు చేసింది. కాలువలు శుభ్రం చేయక వరదలతో రైతుల పంటలు నాశనం కావడాన్ని చూశారు. ధరల స్థిరీకరణ పేరుతో ఒక్క పైసా ఇవ్వలేదు. ఇప్పుడు రైతుల పేరుతో నాటకాలు ఆడుతూ ప్రజలను ధరల స్థిరీకరణ పేరుతో ఒక్క పైసా ఇవ్వలేదు. ఇప్పుడు రైతుల పేరుతో నాటకాలు ఆడుతూ ప్రజలను




తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి దశలో రైతులకు అండగా నిలబడి, ఎరువుల లభ్యతను పర్యవేక్షిస్తూ, సకాలంలో సరఫరా చేయడానికి కట్టుబడి ఉంది.

## లాగరాయి మహిళ మృతి దురదృష్టకరం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషభాస్కర్

**రంపచోడవరం సెప్టెంబర్ 11 (ఎల్లో సింగం ప్రతినిధి):**
రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో రెండు నెలల క్రితం జ్వరం వచ్చి తగ్గి, మరలా మరలా జ్వరం రావడంతో ఆగస్టు నెల 30 న జ్వరంతో భాధపడుతూ స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని,తగ్గక పోవడంతో ఏలేశ్వరం ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది తర్వాత తగ్గకపోవడంతో కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన కొంతం జగత్ జనని(30సం.)పార్థివ దేహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, వారి భర్త నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు విజయ భాస్కర్ నివాళులు అర్పించారు. వారి కుమారుడు సూర్య దీక్షిత్(5)ను చూసి చలించిపోయి,పదవ తరగతి వరకూ మంచి చదువు చదివించి, అతని బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని అన్నారు.లిమట్టి ఖర్చు గా స్వంతనిధులు 10,000/- అందజేశారు.
ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటికే లాగరాయి కింద్ర, లబ్బర్తి లలో జ్వరాలు, కీళ్ళ నొప్పులతో భాధపడడం వల్ల మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరిగిందని, రక్త పరీక్ష నమోనాలు సేకరించి పరీక్షలకు పంపడం జరిగిందని, రెండు రోజుల్లో వైద్య నిపుణుల బృందం కూడా ఈ గ్రామాల్లో పరిస్థితిని పూర్తిగా సమీక్షించడం జరుగుతుందన్నారు. పంచాయతీ సిబ్బంది కాలువల్లో మురుగు లేకుండా చూడడం, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించడం, బ్లీచింగ్ మరియు దోమల నివారణ మందులు స్ప్రేయింగ్ వైద్య సిబ్బందితో కో ఆర్డినేషన్ చేసుకుని చెయ్యాలన్నారు. పరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామస్థులను కూడా మోటివేట్ చెయ్యాలన్నారు.ఆరోగ్యకర సమాజమే కూటమి లక్ష్యమని అన్నారు.



అందుకు అనుగుణంగా అందరూ పనిచెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, జనసేన పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసిరెడ్డి శివ, టీడీపీ నాయకులు వాసంశెట్టి గంగాధర్,జీరెడ్డి వెంకటరమణ, గొర్లె సీతాంబరం,సూరిశెట్టి సురేష్,జడ్డంగి పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీరబాబు,గంటి మల్ల శ్రీను, శెట్టి సుబ్బారావు వానపల్లి చిట్టిబాబు, పసగడుగుల తేజ్, బచ్చ సత్యనారాయణ, రెడ్డి రాజు, వరహాలు, మాడెం శేషుబాబు, అప్పారావు, మాకిరెడ్డి లోవరాజు,పోతల చిట్టిబాబు, గణేష్ శ్రీను, ప్రదీప్,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.రాజవొమ్మంగి సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## మా భూములు మాకే సొంతం: జిందాల్ నిర్వాసితులు

### 81 వ రోజుకు చేరిన జిందాల్ నిర్వాసితుల నిరసన

**శృంగవరపుకోటఎల్లో సింగం**
జిందాల్ నిర్వాసితుల నిరసన 81 వ రోజుకు చేరింది. ఈ రోజు స్థానిక బొడ్డవర లో నిర్వాసితులు మాట్లాడుతూ తమ భూమిని ప్రభుత్వం JSW Aluminium Company కోసమని 2007-2008 లో తీసుకుని, భూమి విలువ కి సమానమైన షేర్ లు ,ఉద్యోగాలు,%=ఢ=% ప్యాకేజి ఇస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి మోసం చేసారని అన్నారు.అయితే భూములు తీసుకున్న నాటి నుండి నేటి వరకూ ఏనాడు కూడా కంపెనీ భూములు పైకి రాలేదు అని అన్నారు. 18 సంవత్సరాలుగా తమ భూములు తాము సాగు చేసుకుంటున్నామని, తమ భూములు తమ ఆధీనం లోనే ఉన్నాయి




అని అన్నారు. వీటిలో మామిడి చెట్లు,జీడి చెట్లు,టేకు చెట్లు,కొబ్బరి చెట్లు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నాము అని అన్నారు. మూడు నెలల క్రితం కంపెనీ వారు మేము సాగు చేసుకుంటున్న భూముల్లో కి దౌర్జన్యం గా ప్రవేశించగా అడ్డుకోవడం జరిగింది అని అన్నారు .అప్పుడు కంపెనీ వారు దౌర్జన్యం గా పోలీసు ల ను తీసుకు వచ్చి మా జీవనాధారమైన చెట్ల ను నరికివేసారని, ఎన్నో ఏళ్ల నుండి ఉన్న వృక్ష సంపదను నాశనం చేసారు అని తెలిపారు.ఈ విషయం పై న్యాయస్థానము ను సంప్రదించడం జరిగింది అని అన్నారు. న్యాయం తమ వైపు ఉందని, న్యాయస్థానం లో తమ కి న్యాయం జరుగుతుంది అని ధీమా వ్యక్తం చేసారు."మా భూములు జిందాల్ కి ఇవ్వము మా భూములు మాకే సొంతం అంటూ గట్టిగా నినాదాలు చేసారు.

## తెలుగుదేశం తోనే నూతన ఆవిష్కరణలు టీడీపీ నాయకులు గణజాల తాతారావ్





**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):**
రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి గ్రామంలో ఈ రోజు కూటమి ప్రభుత్వంతో నూతనంగా తయారుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను కూటమి నాయకులు సర్పంచ్ పంపిణీ చేశారు. నూతన ఆవిష్కరణలు తెలుగుదేశంతోనే సాధ్యమని టీడీపీ నాయకులు గణజాల తాతారావ్ అన్నారు. ప్రభుత్వ పథకాలు, నిత్యవసర వస్తువులు పొందడానికి కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, చెక్కా పంసుబాబు, బారంగి అనుదీప్, సర్పంక్ మురళీకృష్ణ, మాజీ సర్పంక్ కోపూరి రత్నం, ఎలిశెట్టి అప్పలరాజు, గణజాల మల్లిఖార్జున, పంది చిన్నబ్బాయి, జడ్డంగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి తెడ్ల రాంబాబు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు అధికారులను ఆహ్వానించిన ఏరియా హాస్పిటల్ ఛైర్మన్




**విజయవాడ ఎల్లో సింగం**
దేవినేని వెంకటరమణ 100 పడకల హాస్పిటల్ శంకుస్థాపనకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ని జాయింట్ కలెక్టర్ ఇలిక్కియ గారిని డి సి హెచ్ ఎస్ డ్రా మాధవీదేవి సూపరిండెంట్ డ్రా సత్యనారాయణ హాస్పిటల్ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కలిసి ఆహ్వానించటం జరిగింది

## నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు

# మధుసూదన్ జల్లి



తిరుపతి, సెప్టెంబర్ 10(ఎల్లో సింగం) భారతదేశ నూతన ఉపరాష్ట్రపతిగా బీజేపీ ఎన్డీఏ అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించడం దేశ ప్రజలకు గర్వకారణమని, ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ జల్లి తెలిపారు. 152 ఓట్ల మెజార్టీతో 452 ఓట్లు సాధించి విజయం సాధించిన రాధాకృష్ణన్ గెలుపు, దేశ అభివృద్ధి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ప్రతీకమని ఆయన పేర్కొన్నారు. 1957లో తమిళనాడులో జన్మించిన రాధాకృష్ణన్, కేవలం 16 ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్, జనసంగ్ కార్యకలాపాల్లో పాలుపంచుకుని క్రమశిక్షణతో సేవలు ప్రారంభించారు. 1998లో కోయంబత్తూరు నుండి ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందిన ఆయన, అనంతరం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా, జార?ండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల గవర్నర్‌గా అత్యున్నత సేవలు అందించారు. ఆయన రాజకీయ ప్రయాణం నిబద్ధత, అంకితభావానికి ప్రతీకగా నిలిచిందని మధుసూదన్ జల్లి కొనియాడారు. బీసీ వర్గానికి చెందిన నేతగా రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి హోదా అలంకరించడం, ప్రధాని నరేంద్ర మోడీ వెనుకబడిన వర్గాల పట్ల చూపుతున్న ప్రాధాన్యతకు నిదర్శనం అని జల్లి మధుసూదన్ పేర్కొన్నారు. బీసీలను జాతీయ రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంలో సిపి రాధాకృష్ణన్‌కు రాష్ట్ర బీజేపీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, దేశాభివృద్ధి కోసం ఆయన పదవీకాలం విశేషంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి

**-నగరంలోని రోడ్లన్నిటిలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోండి**

**-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, ఎల్లో సింగం వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్నిటిలోనూ గుంతలను పూడ్చాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏఎస్ రామారావు రోడ్, క్రిస్తురాజు పురం, లొయోల కాలేజ్ రోడ్, పంట కాలవరోడ్, పటమట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కంపాక్టర్ బిన్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, నగరంలోని రోడ్లన్నిటిలోనూ గుంతలు పూడ్చాలని, ఎప్పటికప్పుడు గుంతలు లేని నగరంగా విజయవాడ ను ఉంచాలని, అభివృద్ధి కార్యక్రమాలైనా, మరమ్మతులైన చేపట్టినప్పుడు ఖచ్చితంగా బ్యారిగేట్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బ్యారిగేట్లు లేనిదే పనులు చేపట్ట రాదని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లోని డివైడర్ల వద్ద సక్రమంగా పారిశుధ్య నిర్వహణ జరిపించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతుల్ని కల్పించాలని, వసతుల్లో ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి



గుంటూరు, ఎల్లో సింగం నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, కార్యాలయ పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీదనంతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరంలోని 39 మరియు 40 వార్డ్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత సచివాలయంలోని హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి, పని వేళల్లో ఆఫీస్ పని మీద బయటకు వెళ్ళినప్పుడు కార్యదర్శులు తప్పనిసరిగా మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయాలన్నారు. సచివాలయంలో నిర్వహించాల్సిన రిజిస్టర్లను అసంపూర్తిగా నిర్వహించడం పై కార్యదర్శుల పై ఆగ్రహం వ్యక్తం చేసి, భవిష్యత్ లో సదరు రిజిస్టర్లను సరిగా నిర్వహించకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 39వ సచివాలయంలో అడ్మిన్ మరియు ఎడ్యుకేషన్ కార్యదర్శులు లేకపోవుట గమనించి, సదరు సచివాలయంలో ఇంచార్జ్ అడ్మిన్ మరియు ఎడ్యుకేషన్ కార్యదర్శులను నియమించాలని మేనేజర్ ను ఆదేశించారు. సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజల నుండి పిర్యాదులను అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఇక నుండి ప్రతి సదరు సచివాలయంలో ఇంచార్జ్ అడ్మిన్ మరియు ఎడ్యుకేషన్ కార్యదర్శులను నియమించాలని మేనేజర్ ను ఆదేశించారు. సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజల నుండి పిర్యాదులను అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఇక నుండి వార్డ్ సచివాలయాలను ప్రతి రోజు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ సర్వేలు లేదా ఇతర కార్యక్రమాలు ఉంటే తప్పనిసరిగా నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాని ఆదేశించారు. సెలవులు తమ నోడల్ లేదా విభాగ అధికారి ద్వారా మంజూరు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వస్ట్ లు పెరగాలన్నారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు.

## టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో



తిరుమల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## పేట శానిటేషన్ డివిజన్-1 లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



చిలకలూరిపేట ఎల్లో సింగం పట్టణంలోని డివిజన్ వన్ పరిధిలో శానిటేషన్ సేవల నాణ్యతను పరిశీలించేందుకు ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉదయం వేళల్లోనే కమిషనర్ స్వయంగా శానిటేషన్ డివిజన్‌కు సంబంధించి వాహనాలు, బండ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు శానిటేషన్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని గుర్తుచేశారు. వాహనాల సకాలంలో తరలింపు, సిబ్బందికీ విధినిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో కొన్ని బండ్లు సక్రమంగా లేవని గుర్తించిన కమిషనర్, వాటిని వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. పారిశుద్ధ కార్మికుల రోజు వారు అటెండెన్స్ ను పరిశీలించారు. దీనికి సంబంధించి శానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావుకి పలు సూచనలు జారీ చేశారు. అలాగే శుభ్రత నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం ప్రతీసారి నాణ్యమైన శానిటేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి వారం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1 సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## కట్ట పుట్టాలమ్మను దర్శించుకొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



రేణిగుంట, :మండలంలోని కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో వెలిసిన కట్టపుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. బుధవారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి జాతరలో పాల్గొని కట్టపుట్టాలమ్మను దర్శించుకుని మొక్కోలు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్ ని ఘనంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన ఏర్పాట్లను చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరం తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మహిమాన్వితమైన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట పుట్టలమ్మ ఆలయ చైర్మన్ రాజేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, వెంకటాచలం, సుధా, రామ్ నారాయణ, మోహన్, శీను, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# బొబ్బిలి పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు
## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలిఎల్లో సింగం(

బొబ్బిలి పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. బుధవారం పరపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే బేబినాయన మీడియాతో మాట్లాడుతూ బొబ్బిలి పట్టణాభివృద్ధికి మంజూరు చేయాలని పురపాలక శాఖా మంత్రి పి. నారాయణ ను కోరగా రూ.2 కోట్లు మంజూరు చేశారన్నారు. ఆ నిధులను మురుగునీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి టెక్నికల్ అనుమతి వచ్చిందని ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు. ఈ మీడియా సమావేశంలో పురపాలక ఛైర్మన్ రాంబార్కి శరత్ బాబు, కమిషనర్ ఎల్ రామలక్ష్మి పాల్గొన్నారు...

# స్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం( సెప్టెంబర్ 10 )

మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ %-% శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ %-% శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు.మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు. ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు మరియు మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా,మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు మరియు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతోనే ఆత్మహత్యలను నివారణ
## కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జె సి రాజు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఆత్మవిశ్వాసంతోనే ఆత్మహత్యలను నివారించవచ్చునని ఆత్మ విశ్వాసం కోల్పోయినప్పుడే ఆత్మహత్య చేసు కోవాలని తలుస్తారని కానీ సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని రోటరీ మరియు కారుణ్య సంస్థల ఛైర్మన్ జె సి రాజు సూచించారు. బుధవారం స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీ ఆవరణంలో ఆత్మ హత్యలు నివారణ దినోత్సవం నేపథ్యం లో గోడపత్రికలను ప్రదర్శించి ఆత్మహ త్యలు నివారణ పై అవగాహన కార్యక్ర మాన్ని కారుణ్య చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్ నిర్వహించారు. ఈ సందర్బం గా జె సి రాజు మాట్లాడుతూ ఒక్కొ వయసులో ఒక్కొక్కరికి ఒక్కో సమస్య తో వారిని చుట్టుముట్టి మనిషిని బల హీన పరుస్తాయని ,మానసికంగా కృంగ దీస్తాయని ,అవే ఆత్మహత్యకు ప్రేరిపి స్తాయని అన్నారు. అలాంటి సమయం లోనే ఆత్మస్థైర్యం తో ఆలోచించాలని, సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాద న్న విషయాన్ని ఆలోచన చేయాలని అ న్నారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉం టుందని ఒత్తిడిని అధిగమిస్తే సమస్యలే ఉండవని అన్నారు. కుటుంబమైనా, సమాజమైనా ఆత్మహత్యలకు దారితీ స్తున్న కారణాలపై దృష్టి పెట్టాలన్నారు. మనచుట్టూ ఉన్న వ్యక్తులు,పిల్లలు ఒత్తి డికి గురవుతున్నట్లు గమనిస్తే వారు మనసువిప్పి మాట్లాడేలా చేయాలన్నా రు. వారికి మేము ఉన్నామన్న భరోసా కల్పించాలని తెలిపారు. వారిలో ఒత్తిడి ని తగ్గించి వారితో మాట్లాడి ధైర్యాన్ని ఇ వ్వాల్సిన భాద్యత తల్లిదండ్రులు, కు టుంబ సభ్యులు, స్నేహితులపై ఉంద న్నారు.గృహ హింస,నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు వల్ల యువత ఆత్మహత్య లకు పాల్పడడం బాధను కలిగించే విష యమని అన్నారు.విద్య ఆత్మ విశ్వాసా న్ని పెంపొందించేదిగా ఉండాలన్నారు. విద్యా సంస్థల్లో పిల్లలకు జీవితం పట్ల ఆసక్తి కలిగించేలా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు.ప్రభుత్వం, కుటుంబం, విద్యాసంస్థలు మానసిక ఆ రోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఆత్మహత్యలను నివారించవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ అప్పలనాయుడు, కాలేజ్ డైరెక్టర్స్ చుక్క రమణ ,శైలేంద్ర, కారుణ్య సభ్యు లు పాల్గొన్నారు..

# కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన
## జి ఎం. షాలేం రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లా సంఘం (సెప్టెంబర్ 10 )

కొత్తగూడెం ఏరియాలో 2025-26 వార్షిక సంవత్సరంనకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ లో(బుధవారం)న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు క్రీడలు కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ లతో ఈ వార్షిక సంవత్సరం లోని యూపీఎస్%డ%జి ఏ క్రీడాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడలలో పాల్గొనడం వలన ప్రతి విషయంలోనూ పాజిటివ్ థింకింగ్ పెరుగుతుందని అందువలన మన వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేయడం జరిగింది. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించు కోకుండా పాల్గొనాలన్నారు, క్రీడలలో పాల్గొను ప్రతివారు పాజిటివ్ థింకింగ్ తో పాల్గొనాలని రీజినల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ లో జరుగు క్రీడలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు కీర్తి ప్రతిష్టాలు పెంపుందించాలన్నీ క్రీడాకారులకు తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి. హరీష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైసర్ ఎం.సి పోస్నేట్, యూనియన్ ప్రతినిధులు స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ భూక్యా.భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, వివిధ క్రీడాల కెప్టెన్స్, క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి
## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బేబినాయన సూచించారు. బుధవారం బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో ఉన్న పీహెచ్ సీ నుంచి సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పీహెచ్ సీ లోని ల్యాబ్, ఫార్మసీ గది, మందుల రికార్డులు, ఓపి రిజిష్టర్ ను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలుపై అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఇన్ ఛార్జ్ డాక్టర్ వంశీ తో మాట్లాడి ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహ కారం కావాలన్నా తెలియజేయాలని ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు.పీహెచ్ సీ డాక్టర్ వంశీ మాట్లాడుతూ సుమారు 93 మంది సిబ్బంది ఉన్న ఆసుపత్రికి సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి భవనం అవసరమని అందులో ప్రతి వారం మరియు ప్రతినెల జరిగే సమావే శాలు, సిబ్బంది ట్రైనింగ్ కొరకు ఉప యోగించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వ హిస్తామని చెప్పారు.అందుకే భవనం మంజూరు చేసి నిర్మిస్తే సమావేశాలకు ఉపయోగపడతాయని అన్నారు.ఈ విషయం పై సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమావేశ పు భవన నిర్మాణం చేపట్టేలా చూస్తా నని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.